### అభివృద్ధిని చూసి

# మరోసారి ఆశీర్వదించండి

### జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు



బీఆర్ఎస్‌లో చేరి షిండేకు మద్దతు ప్రకటిస్తున్న పిప్పిరేగడితండా వాసులు

నిజాంసాగర్, నవంబర్16: రాష్ట్రంలో 65 ఏండ్ల నుంచి కానరాని అభివృద్ధి కేవలం పదేండ్లలో చేశారని, మరోసారి ఆశీర్వదించి సీఎంగా కేసీఆర్, జుక్కల్ ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండేను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని పిప్పిరేగడి తండాలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం నాలుగున్నర కోట్లు వెచ్చించి ప్రభుత్వం రోడ్డు వేయించిందని అన్నారు. ప్రస్తుతం తండావాసులు అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అనంతరం తండాకు చెందిన 170 మంది ప్రజలు తామంతా బీఆర్ఎస్ వెంటే ఉంటాం, హన్మంత్‌షిండేను గెలిపిస్తాం అంటూ తీర్మానం చేసి అందుకు సంబంధించిన పత్రాన్ని జడ్పీ మాజీ చైర్మన్‌కు అందజేశారు. అనంతరం మహ్మద్‌నగర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గాలిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు లక్ష్మారెడ్డి, లక్ష్మినారాయణ, చందర్, రెడ్యానాయక్, అంకిత శ్రీనివాస్, అఫ్జల్, కాశయ్య, మహేందర్, ఇఫ్తేకర్, సాయాగౌడ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్

- ఆపదలో అండగా ఉంటా..
- మరోసారి ఆశీర్వదించండి..
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- బిచ్కుంద మండలంలో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే షిండేకు స్వాగతం పలుకుతున్న సిర్‌సముందర్ మహిళలు

బిచ్కుంద, నవంబర్ 16: తాను లోకల్ వ్యక్తిని అని, ఇతర పార్టీల అభ్యర్థులు వేరే జిల్లాలకు చెందిన వారని, తనను ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. తనను గెలిపిస్తే జుక్కల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. మండలంలోని పుల్కల్, బండారెంజల్, గుండెనెమ్లి, వాజిద్‌నగర్, సిర్‌సముందర్, రాజుల్లా, ఫత్లాపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం షిండే మాట్లాడుతూ.. రూ.476కోట్ల నిధులతో నాగమడుగు ఎత్తిపోతల పథకం చేపడుతున్నట్లు తెలిపారు. మత్తడి నిర్మాణ పనులు పూర్తయితే నియోజకవర్గం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. గత పాలకుల హయాంలో పింఛన్ రూ.రెండు వందలు ఉండేదని, దానిని బీఆర్ఎస్ ప్రభుత్వం మొదట వెయ్యి చేసిందని, ప్రస్తుతం 2016కు పెంచారని చెప్పారు. దానిని విడుతల వారీగా రూ.4016కు పెంచుతామన్నారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.4016 అందిస్తున్నామని, తాము అధికారంలోకి వస్తే దానిని క్రమంగా 6016కు పెంచుతామని తెలిపారు. రేషన్ షాపుల్లో అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలాన్ని దళితబంధుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక రూ.పది లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశామని, దీంతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించారన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, కేసీఆర్‌ను సీఎంగా చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమాల్లో ఎంపీపీ అశోక్‌పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్‌పటేల్, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు నాల్చార్ బాలు శ్రీహరి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బస్వరాజ్ పటేల్, మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు అసద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు

మద్నూర్, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర నాయకుడు సుల్తాన్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే గురువారం బిచ్కుందలో నిర్వహించిన కార్యక్రమంలో సుల్తాన్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన గెలుపు కోసం కృషి చేయాలని, అండగా ఉంటానని షిండే ఆయనకు భరోసా ఇచ్చారు. అనంతరం సుల్తాన్ విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో గుర్తింపు లేని, నాన్‌లోకల్ వారికి అధిష్ఠానం టికెట్ కేటాయించిందని అన్నారు. షిండే ఒక మంచి వ్యక్తి అని, బీఆర్ఎస్‌లో మైనార్టీలకు గుర్తింపు ఉన్నదని తెలిపారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని ధీమా వ్యక్తంచేశారు. షిండే గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫార్, నాయకులు మోయిన్‌పటేల్, ఎంకే పటేల్, ముక్తాయర్, అసద్‌అలీ, కలీం పటేల్, మహ్మద్, విఠల్, హన్మాండ్లు, సాయి, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



సుల్తాన్‌ను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే షిండే

## సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పెద్ద కొడప్‌గల్/ నిజాంసాగర్, నవంబర్ 16: పెద్దకొడప్‌గల్ ప్రజలకు సైబర్ నేరాలపై ఎస్సై కోనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం తెలుపవద్దన్నారు. ఫోన్‌లో వచ్చిన అనవసర లింక్‌లను ఓపెన్ చేయొద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి వివరాలు తెలుపాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రవి,సంజీవ్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ మండలంలోని బుర్గుల్ గ్రామంలో గురువారం పోలీసు అధికారి శ్యాం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కొత్త, అపరిచత వ్యక్తులు ఎరవైనా ఫోన్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతా, ఓటీపీ నంబర్లు అడిగితే ఎలాంటి వివరాలు చెప్పొద్దని సూచించారు. పిల్లలు ఫోన్ వాడితే వారిపై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది వీరభద్ర తదితరులు ఉన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం

డోంగ్లీ, నవంబర్16: మండలంలోని మాదన్‌హిప్పర్గా, మొఘా గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీల అధ్యక్షులను గురువారం నియమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు పాటిల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు విలాస్ గైక్వాడ్, హన్మంత్ రావు, ప్రకాశ్ పాటిల్ పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు

బిచ్కుంద,నవంబర్ 16: బాన్సువాడ డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో బిచ్కుందలో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. బిచ్కుంద పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా కమ్మరిగుడి, గాంధీ చౌక్ వరకు కొనసాగింది. ఎస్సైలు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, కోనారెడ్డి, కేంద్ర బలగాలతోపాటు సీఏపీఎఫ్ పోలీసులు కవాతులో పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొన్న నర్సింగ్‌రావుపల్లి గ్రామస్తులు

## ఘనంగా గంగామాత విగ్రహ ప్రతిష్ఠాపన

నిజాంసాగర్, నవంబర్ 16: మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి గ్రామంలో గంగామాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ప్రారంభమైన వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. వేడుకల్లో భాగంగా మొదటి రోజు విగ్రహ ప్రతిష్ఠాపన, హోమం, అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. రెండోరోజు శుక్రవారం బోనాలు, జాతర ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. ఉదయం నుంచి వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, పండరి, రాంరెడ్డి, విఠల్‌గౌడ్‌తోపాటు ఆలయ కమిటీ సభ్యులు, విగ్రహ దాత గోవింద్, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★My Old Surname/Name was AREPELLI NIRMALA now my New Surname/Name was AREPELLI JYOTHI R/o. H.No.1-44, Mothe, Velpur Mandal Nizamabad. T.S.
NTZ-318665

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.